


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 20TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 289 COST : 3\- KHAMMAM, TELANGANA


మంగళవారం 20 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 289 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఏ క్షణమైనా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్!



# హరీశ్‌రావుకు సిట్ నోటీసులు



**ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని ఆదేశం**
**సీఆర్పీసీ సెక్షన్ 160 కింద అందజేత**
**మంగళవారం ఉదయం 11 గంటలకు రావాలంటూ సోమవారం రాత్రి నోటీసు**
**నార్సింగ్ నివాసంలో సిబ్బందికి అందజేత**
**సిద్దిపేట పర్యటనలో ఉన్న మాజీ మంత్రి హరీశ్‌రావుకు నోటీసు ఇదే తొలిసారి**

**హైదరాబాద్?, జనవరి 19 :**
ఫోన్? ట్యాపింగ్? కేసులో సంచలనం చోటుచేసుకుంది. మాజీ మంత్రి హరీశ్? రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్?) నోటీసులు జారీ చేసింది. మంగళవారమే (నేడు) జూబ్లీహిల్స్? పోలీసు స్టేషన్లోని సిట్? కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సోమవారం రాత్రి సీఆర్పీఎస్? సెక్షన్? 160 కింద నోటీసు ఇచ్చింది. మంగళవారం ఉదయం 11 గంటలకు అధికారుల ఎదుట హాజరు కావాలని అందులో పేర్కొంది. జూబ్లీహిల్స్? ఏసీపీ పి.వెంకటగిరి ఈ నోటీసులను జారీ చేశారు. 2024 మార్చి పదో తేదీన నమోదైన కేసు క్రైం నంబరు 243/2024 ఐపీసీ సెక్షన్? 166, 409, 427, 201, 120(బీ) రెడ్?విత్? 34.3 ఆఫ్? పీడీపీపీ యాక్ట్? 1984 సెక్షన్? 65, 66, 66(ఎఫ్?)(1)(బీ)(2) అండ్? 70 ఆఫ్? ఇన్ఫర్మేషన్? టెక్నాలజీ యాక్ట్? కింద పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన కేసు తదుపరి విచారణలో భాగంగా ఈ నోటీసులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఫోన్? ట్యాపింగ్? కేసులో కొన్ని వాస్తవాలు, ఘటనలపై మీకు అవగాహన ఉందని దర్యాప్తులో తెలిసిందని, దానిపై విచారించాల్సి ఉందని,

## ఘోర రోడ్డుప్రమాదం.. నలుగురి మృతి..



భైంసా, జనవరి 20: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఇవాళ(మంగళవారం) తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు– కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

మృతులు నిర్మల్ జిల్లా కుబేర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన వారిగా తెలుస్తోంది. మృతుల్ని బాబన్న, భోజరాం పటేల్, రాజన్న, వికాస్?గా గుర్తించారు. ఈ నలుగురు హైదరాబాద్ నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.

కారు అదుపుతప్పి కంటైనర్?ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో రోడ్డుపై రాకపోకలకు ఆటంకం కలిగింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్?మార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ట్రాన్స్‌కో, జెన్‌కోలలో బదిలీలలు



## భారీ పెట్టుబడుల సమీకరణే లక్ష్యంగా..


**వరల్డ్ ఎకనమిక్‌ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి**
**దిగ్గజ కార్పొరేట్ సంస్థల అధినేతలతో భేటీ కానున్న ముఖ్యమంత్రి**
**ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్‌లపై దృష్టి.. తెలంగాణ సత్తా చాటేలా విజన్ డాక్యుమెంట్ ప్రదర్శన**



హైదరాబాద్ జనవరి 19
ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సోమవారం దావోస్? బయల్దేరి వెళ్లారు. అంతకుముందు ఉదయం మేడారంలో గిరిజన దేవతలు సమ్మక్క–సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం హైదరాబాద్? చేరుకొని స్విట్జర్లాండ్?లోని దావోచవతీతీచ?సకు ప్రయాణమయ్యారు. అక్కడ తెలంగాణ పెవిలియన్?లో ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వేర్వేరుగా భేటీ అవుతారని అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో గూగుల్?, యూనిలీవర్?, హనీవెల్?, సేల్స్?ఫోర్స్?, లోరేల్?, నోవార్టిస్?, టాటా గ్రూప్స్?, డీపీ వరల్డ్?, ఇన్ఫోసిస్?, సిస్కో వంటి ప్రముఖ సంస్థలు

## కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారా..? తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి (జవీ =వఝుత్ష్త్ర =వ౧౧౨) తీపికబురు అందించారు. అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఒకవేళ అర్హత ఉన్నా రేషన్ కార్డు అందకపోతే కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్రంలోని ప్రజలందరికీ సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. అర్హత ఉండి లబ్ది పొందకుండా ఎవరూ ఉండకూడదని తెలిపారు. ఖమ్మం జిల్లా మద్దులపల్లిలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డులపై కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో పేదలెవ్వరూ ఇబ్బంది పడకూడదని, ఏ ఒక్కరూ ఆహార భద్రతకు దూరం కాకూడదని అన్నారు. రేషన్ కార్డుకు అర్హత ఉండి ఇప్పటివరకు పొందనివారు తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్? ఏసీపీ కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. నిజానికి, హరీశ్? రావు తన సొంత నియోజకవర్గం సిద్దిపేట పర్యటనలో ఉండగా.. నార్సింగిలోని ఆయన నివాసానికి అధికారులు చేరుకున్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా ఎవరూ లేరు.దాంతో, నోటీసు కాపీని సిబ్బందికి అందజేశారు. కాగా, రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన ఫోన్? ట్యాపింగ్? కేసులో తొలిసారిగా బీఆర్?ఎస్? కీలక నేతకు నోటీసులు జారీ చేయడం.. ఇప్పుడు ఏకంగా ఆయనను విచారించి స్టేట్?మెంట్? రికార్డు చేసేందుకు సిట్? సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు ప్రస్తుత, మాజీ అధికారులు, రాజకీయ నాయకుల్ని విచారించిన సిట్?.. విచారణలో లభించిన సమాచారం ఆధారంగా హరీశ్? రావును విచారించి స్టేట్?మెంట్? రికార్డు చేసేందుకు సిద్ధమైంది. నిజానికి, సిట్? నుంచి తనకు నోటీసులు అందుతాయని హరీశ్?రావు గతంలోనే ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల ముందు ఫార్ములా ఈ కారు రేసులో కేటీఆర్?కు నోటీసులు జారీ చేశారని, మున్సిపల్? ఎన్నికల నేపథ్యంలో తనకు ఇస్తారని ముందుగానే అంచనా వేసి చెప్పారు. ఫోన్? ట్యాపింగ్? వ్యవహారంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవసరాన్నిబట్టి అధికారులు ట్యాపింగ్? చేస్తారని హరీశ్?రావు గతంలో వ్యాఖ్యానించడం గమనార్హం. ఇక, పలువురు అధికారులు, నాయకులను విచారించిన తర్వాత దర్యాప్తులో భాగంగా హరీశ్?కు సిట్? నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ముందు నుంచీ కేసీఆర్? పేరు వినిపిస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆయనకు కూడా నోటచెవతీతీచ?సలు జారీ చేసి స్టేట్?మెంట్? రికార్డు చేసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# ఏ క్షణమైనా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్!

తెలంగాణలో స్థానిక సంస్థల సమరానికి రంగం సిద్ధమైంది. రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) అడుగులు వేగవంతం చేశాయి. మేడారంలో జరిగిన చారిత్రాత్మక క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పచ్చజెండా ఊపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందించిన వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) తన అధికారిక వెబ్?సైట్?లో పొందుపరిచింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న అతిపెద్ద అడ్డంకి తొలగిపోయింది. రిజర్వేషన్ల జాబితా బహిర్గతం కావడంతో ఇప్పుడు ఏ క్షణమైనా పూర్తిస్థాయి ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఫిబ్రవరి 14వ తేదీ నుండి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. పలు విడతల్లో ఈ ఎన్నికలను నిర్వహించేందుకు రాజుజ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జనవరి ఆఖరులోపు షెడ్యూల్ విడుదల చేసి, ఫిబ్రవరి మూడో వారంలో పోలింగ్ ముగించేలా కసరత్తు జరుగుతోంది. రిజర్వేషన్ల ప్రకటనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిమగ్నమయ్యాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరచవతీతీచస్ మరియు బీజేపీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.

వీబఅఉఎఅజూఖశ్రీ జుశ్రీవష్ఉశీఅం
రాజుజ వెబ్?సైట్?లో రిజర్వేషన్ల వివరాలు అందుబాటులోకి రావడంతో, తమ వార్డు ఏ వర్గానికి కేటాయించబడిందో తెలుసుకునేందుకు అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. రిజర్వేషన్ల మార్పులతో చాలామంది సిట్టింగ్ కౌన్సిలర్లు మరియు కార్పొరేటర్లు తమ స్థానాలను కోల్పోయే ప్రమాదం ఉండగా, కొత్త వారికి అవకాశాలు దక్కేలా ఉన్నాయి. మరోవైపు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితాల తయారీ మరియు పోలింగ్ సిబ్బంది నియామకం వంటి పనులను రాజుజ ఇప్పటికే తుది దశకు చేర్చింది. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో రాజకీయ బలాబలాలను నిర్ణయించే అవకాశం ఉండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం..

**వడ్డీలేని రుణాలు మహిళా సాధికారతకు బాటలు.**
**పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాలు అమలు జరగాలి.**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**
**కొత్తగూడెం క్లబ్‌లో అట్టహాసంగా రుణాల పంపిణీ కార్యక్రమం.**
**రూ. 2.88 కోట్ల మెగా చెక్కును అందించిన ఎమ్మెల్యే కూనంనేని.**
**60 డివిజన్ల పరిధిలోని 864 గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందజేత.**





భద్రాద్రి కొత్తగూడెం/
కొత్తగూడెం / జనవరి 19 / అక్షరం న్యూస్ –:: మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని, పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్?లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఆయన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 864 పట్టణ స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రూ. 2,88,35,377ల విలువైన మెగా చెక్కును ఆయన మహిళా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ..మహిళలు పొదుపుతో పాటు చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని, ఇంటి అవసరాలకు, సొంత అవసరాలకు మంజూరైన రుణాన్ని వినియోగించోద్దని సూచించారు. పూర్తిస్థాయిలో రుణాలు పంపిణి చేసి మహిళలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 60 డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో డి మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిఎమచవతీతీచస్ రాజేష్, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ మేనేజర్లు రవీందర్, ఎల్ వి సత్యనారాయణ, టిఎలచవతీతీచఫ్ బాధ్యులు ఎంఏ సబీరాబేగం, భారతి, ప్రవల్లిక, స్వరూప, మాజీ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, నాయకులు వాసిరెడి మురళి, కొమరి హన్మంతరావు, జక్కుల రాములు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల రమేష్, గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో, జెన్‌కోలలో బదిలీలలు

నిబంధనలు మార్చాలంటున్న ఉద్యోగులు

హైదరాబాద్?, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా ప్రభుత్వ శాఖల్లో మూడేళ్లపాటు విద్యాశాఖలో అయితే మాత్రం 8 ఏళ్లు ఒకే చోట పనిచేస్తే తప్పనిసరిగా బదిలీ అవుతారు. కానీ తెలంగాణ ట్రాన్స్?కో, జెన్?కోలలో బదిలీ మార్గదర్శకాలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. విద్యుత్?సౌధలో డీఈ నుంచి ఏఈ దాకా విధిగా 10 ఏళ్లు పనిచేస్తేనే బదిలీ చేస్తారు!. జనరేటింగ్? స్టేషన్లలో విధిగా 15 ఏళ్లు పనిచేయాలనే నిబంధన విధించారు. అంటే ఇది ఒక ఉద్యోగి లేదా అధికారి జీవితకాలంలో సగం సర్వీసుతో సమానం. ట్రాన్స్?కోలో అయితే ఖాళీలుంటేనే ఆ ఖాళీలను భర్తీ చేయడానికి బదిలీలు చేస్తామనేలా నిబంధన విధించారు. ఇటువంటి నిబంధనలు విమర్శలకు తావిస్తున్నాయి. ఈ రెండు సంస్థలతో పోల్చితే ఉత్తర డిస్కమ్?, దక్షిణ డిస్కమ్?లు కనీసం మూడేళ్ల సర్వీసు ఉన్నవారికి స్థానచలనం కల్పించాయి. విద్యుత్?సౌధ క్యాంటీన్?లో టీ రూ.10, టిఫిన్? రూ.20, భోజనం రూ.30కి దొరుకుతుంది. అయినా, విద్యుత్? సౌధలో పనిచేస్తున్నవారందరికీ కార్పొరేట్? అలవెన్స్? వర్తింపజేస్తున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో ఏ అలవెన్స్?ను వర్తింపజేయకపోవడం, విద్యుత్? సౌధలో ఉన్నవారిని అసలు కదిలించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మార్గదర్శకాలను సరిగా రూపొందించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి






## ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 19**

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు,సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని,ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు.

పెండింగ్ ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు.న్యాయాధికారులతో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా,నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి రవాణా,మట్కా,పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏరైవ్-ఏలైవ్ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు.
ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ మరియు సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ పెట్టుబడుల సమీకరణే లక్ష్యంగా..

ఉన్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రతినిధులతో నిర్వహించే రౌండ్?టేబుల్? సమావేశాల్లో సీఎం పాల్గొంటారు. ఈ చర్చల సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఇప్పటికే స్థాపించిన పరిశ్రమల విస్తరణపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ఐటీ, ఏఐ, లైఫ్? సైన్సెస్?, తయారీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆహ్వానించడమే లక్ష్యంగా చర్చలు జరుగుతాయని తెలుస్తోంది. ఆ దిశగా గత డిసెంబరులో హైదరాబాద్?లో నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్? గ్లోబల్? సమ్మిట్?'లో విజన్? డాక్యుమెంట్?ను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. 2047 నాటికి తెలంగాణ మూడు ట్రిలియన్? డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ఈ డాక్యుమెంట్?ను రూపొందించారు. అందుకే వరల్డ్? ఎకనామిక్? ఫోరం వేదికగా తెలంగాణ అభివృద్ధి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా 'తెలంగాణ రైజింగ్? 2047 విజన్? డాక్యుమెంట్?'ను ప్రదర్శించాలని సంబంధిత అధికారులు, మంత్రులకు సీఎం ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. కాగా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్? బాబు ఇప్పటికే దావోస్? చేరుకున్నారు. సీఎం రేవంత్?తో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్షచవతీతీచ?సరెడ్డి, ఎంపీ చామల కిరణ్?కుమార్?రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు బయల్దేరి వెళ్లారు.

# సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**వనపర్తి జనవరి 19.**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.
సోమవారం రాజపేట శివారులో ఉన్న వైటీసీ భవనంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులకు తమ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ శిక్షణ శిబిరాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న అన్ని కీలక అంశాలను సర్పంచులు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. సర్పంచులకు ఐదు సంవత్సరాల పదవీకాలం ఉంటుందని, ఈ ఐదు సంవత్సరాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులందరూ తమ విధుల్ని తెలుసుకొని సమర్థవంతంగా పనిచేయాలని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం తాను సర్పంచులకు ఎప్పుడు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో భాగంగా ఇదివరకు సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వారితో కొంతసేపు నూతన సర్పంచులకు అనుభవాలను పంచుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. గతంలో వారు సర్పంచులుగా ఉన్న సమయంలో చేసిన మంచి పనుల గురించి, విధుల పట్ల వారికున్న అవగాహన గురించి తోటి వారితో పంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచు లకు కలెక్టర్ శిక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు.
ఈ సమావేశంలో డీపీ ఓ తరుణ్, డిఎల్పిఓ రఘునాథ్, ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం

**ఆత్మకూరు యం జనవరి 19 యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పోతిరెడ్డిపల్లి గ్రామ నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఉప సర్పంచ్ మెట్టు లలిత వార్డు మెంబర్లు ఇంద్రాల అంజయ్య మక్తల మంగమ్మ ఇంద్రాల రేణుక లు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది గ్రామములో పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామపంచాయతీ వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగింది దానిలో ప్రధానంగా1, బిక్కేరువాగుపై హై లెవల్ వంతెన నిర్మాణం పారుపల్లి ఎక్స్ రోడ్డు వయా పోతిరెడ్డిపల్లి నుండి రహీంఖాన్ పేట వరకు బిటి రోడ్డు నిర్మాణము గ్రామపంచాయతీ నూతన భవనం బిసి కమ్యూనిటీ భవనము సిసి రోడ్ల నిర్మాణము అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ల గురించి తెలియజేయడం జరిగింది ఎమ్మెల్యే వీటిపై సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్
జక్కు మల్లారెడ్డి మెట్టు అంతిరెడ్డి మంచోజు అమరేంద్ర చారి కడకంచి కుమార్ పాల్గొన్నారు



# కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే

# ప్రభుత్వ అధికారుల లక్ష్యం..





## కమిషనర్ మహమ్మద్ అయాజ్

కరీంనగర్/జమ్మికుంట/జనవరి 19/అక్షరం న్యూస్ : రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి, వారందరిని ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్రంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలన్నదే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం రోజున జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 387 సంఘాలకు ఒక కోటి 48లక్షల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ మహమ్మద్ అయాజ్, డీఎంసీ శ్రీవాణిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలన్నీ సభ్యులందరూ సమిష్టిగా ఉండి రెగ్యులర్గా సమావేశాన్ని నిర్వహిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మన పట్టణంలో జరుగుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జమ్మికుంట పట్టణంలో ప్రత్యేకంగా జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేధం, హరితహారం అనేక కార్యక్రమాల్లో మహిళ యొక్క పాత్ర చాలా కీలకమైందన్నారు. మహిళలు అందరూ కేవలం బ్యాంక్ రుణాలు, ప్రభుత్వం అందించే ఇతర కార్యక్రమాలలో, జమ్మికుంట పట్టణం యొక్క అభివృద్ధిలో భాగస్వాసామ్యం కావాలన్నారు. మీ యొక్క సహకారం లేనిది ఏ కార్యక్రమం అది సక్సెస్ కాదని, మనకు ఉన్న 691 సంఘాలకు సుమారుగా 7287 మంది సంఘ సభ్యులు ఉన్నారంటే పట్టణంలో ఉన్న గృహాల సంఖ్యలో దాదాపు 80 శాతం సభ్యులు మన మున్సిపాలిటీలో యొక్క సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. ఈరోజు మనం చాలా మున్సిపాలిటిలలో రాష్ట్రస్థాయిలో గాని జాతీయస్థాయిలో గాని అవార్డులు వచ్చాయంటే కేవలం మహిళా సంఘాల సభ్యుల యొక్క సహకారం వల్లనేని నేను గర్వంగా చెప్పబోతున్నామన్నారు. జమ్మికుంట పట్టణం రాష్ట్ర స్థాయిలో, జాతీయ సేవా ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దాలంటే అది కేవలం మెప్మాలోని మహిళ సంఘాల సభ్యులతోనే సాధ్యమన్నారు. మన పట్టణం మనం ఎక్కడకు వెళ్లిన జమ్మికుంట అంటే గర్వంగా చెప్పుకునే పరిస్థితి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, జ్యోతి. స్వర్ణరేఖ, లావణ్య, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు అర్పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం..**

**పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు..**

**చింతకాని మండలం వందనం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ చింతకాని, జనవరి/ 19
(అక్షరం న్యూస్ )

ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొదుమూరు - వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.

కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు.

నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.



వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డి లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు.

మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

లిలిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 35 కోట్ల వ్యయంతో కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు.

కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫచవతీతీచ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎసచవతీతీచ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎసచవతీతీచ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడకు పార్టీ అండగా ఉంటుంది..

**పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావుని పరామర్శించిన... టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (అక్షరం న్యూస్)
కొత్తగూడెం నియోజకవర్గం, పాల్వంచ పరిధిలోని పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ప్యాక్చరై చికిత్స పొంది సోములగూడెం వారి ఇంటి దగ్గరవిశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా నాగాసీతారాములు వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని అధైర్య పడవద్దు పార్టీ మీకు అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు . వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్రావు,ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,జిల్లాఓబీసీ సెక్రటరీ బొబ్బాల .వెంకట్ యాదవ్ ఉన్నారు.

## పి.ఎస్.హెచ్.ఎమ్.ఏ సభ్యత్వ నమోదు .

**రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్.**



**జగిత్యాల/మెట్ పల్లి/జనవరి 19/అక్షరం న్యూస్:**
జగిత్యాల జిల్లా పి.ఎస్.హెచ్.ఎమ్.ఏ ఆధ్వర్యంలో మేడిపల్లి, భీమారం మండలాల్లో నిర్వహించిన పి.ఎస్.హెచ్.ఎమ్.ఏ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.
ప్రాథమిక విద్య బలోపేతానికి ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రస్థాయిలో చర్చించి పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని మురళీధర్ గౌడ్ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పి.ఎస్.హెచ్.ఎమ్.ఏ జిల్లా అధ్యక్షులు అచ్చ విజయభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మారెడ్డి, జిల్లా కోశాధికారి రవీందర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, కార్యదర్శి రమేష్?తో పాటు వివిధ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నాయకులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాభివృద్ధి కోసం ముందుకు రావడం అభినందనీయం.



**జగిత్యాల/కోరుట్ల/ జనవరి 19 /అక్షరం న్యూస్:**
విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు వచ్చి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు.
సోమవారం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని శిశుమందిర్?లో నిమిషకవి నవీన్--దివ్య, గోనె సురేందర్--మేఘనలు సొంత నిధులతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టగా, వాటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం గొప్ప సామాజిక బాధ్యతగా పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నిమిషకవి నవీన్--దివ్య, గోనె సురేందర్--మేఘనలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో విద్యాభివృద్ధికి సహకరించిన నిమిషకవి నవీన్--దివ్య, గోనె సురేందర్--మేఘనలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేనిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో అయిలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, విద్య పీఠం కరీంనగర్ ఇంచార్జీ కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి బండారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, కోరుట్ల అధ్యక్షుడు వేముల రవి కిరణ్?తో పాటు స్థానిక నాయకులు రమేష్, రాములు, గోపి, రాజు, సురేష్, సుదర్శన్, తుకారం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరు సమ్మక్క జాతర ప్రదేశాన్ని సందర్శించిన ఎస్సై దికొండ రమేష్

**ఓదెల/ పెద్దపల్లి జనవరి 19(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో సమ్మక్క గుట్టలలో వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా జాతర ప్రదేశాన్ని పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ సందర్శించారు. సోమవారం సాయంత్రం ఆయన జాతర ప్రదేశాన్ని సందర్శించి జాతర నిర్వాహకులతో స్థానిక నాయకులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని జాతరకు ఎక్కువ మొత్తంలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. జాతర ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎసచవతీతీచ సూచించారు.



# అధికారుల నిర్లక్ష్యానికి మహిళల పోరాటం

## ప్రభుత్వ భూమి, పట్టా భూమిలో అక్రమ కమర్షియల్ నిర్మాణం
## మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన కంపించని అధికారులు
## కేయూడీఏ వరంగల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులు, పట్టాదారు ఫిర్యాదు

జగిత్యాల /మెట్?పల్లి/ జనవరి 19/ అక్షరం న్యూస్:

పట్టణంలోని సర్వే నెంబర్ 1536 ప్రభుత్వ భూమితో పాటు సర్వే నెంబర్ 53 పట్టా భూమిని ఆక్రమించి అక్రమంగా కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణం చేపడుతున్నారని మహిళా సంఘాల సభ్యులు, పట్టాదారు ఆరోపించారు. ఈ విషయ పై ఇప్పటికే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో, వరంగల్?లోని కాకతీయ అర్బన్ డెవలప్?మెంట్ అథారిటీ (కేయూడీఏ) కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు, సర్వే నెంబర్ 53 భూమికి చెందిన పట్టాదారు చిటిమెల రవి మాట్లాడుతూ౹
పట్టణానికి చెందిన కట్కం రాధ (గంగారెడ్డి) అనే వ్యక్తి ప్రభుత్వ భూమితో పాటు పట్టా భూమిని ఆక్రమించి అక్రమంగా కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నాడని ఆరోపించారు. దీనిపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్?కు, టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.
మహిళా సంఘాల సభ్యులు వివరించుతూ,
సర్వే నెంబర్ 1536 ప్రభుత్వ భూమిని 1997 సంవత్సరంలో అప్పటి రెవెన్యూ అధికారులు, అప్పటి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మూడు మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి కేటాయించారని తెలిపారు. ఆ భూమిలో బేస్?మెంట్ లెవెల్ వరకు నిర్మాణం చేపట్టామని, ప్రహారి గోడ కోసం కొంత స్థలం వదిలినట్లు చెప్పారు. అయితే మిగిలిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నాడని ఆరోపించారు.



అక్రమ నిర్మాణదారుడు తన సొంత భూమి సర్వే నెంబర్ 51లో 2021లో ప్రభుత్వ అనుమతులు పొందినప్పటికీ, ఆ అనుమతుల గడువు 2024లో ముగిసిందని తెలిపారు. గడువు ముగిసిన తరువాత రెన్యూవల్ చేయించుకోకుండా 2025లో మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభించి, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1536తో పాటు సర్వే నెంబర్ 53 పట్టా భూమిలో సెట్?బ్యాక్ వదలకుండా అక్రమ నిర్మాణం చేస్తున్నాడని ఆరోపించారు.
ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్?, టౌన్ ప్లానింగ్ అధికారులు, తహసీల్దార్?, ఆర్డీఓలకు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో చేసేదేమీ లేక వరంగల్?లోని కేయూడీఏ కార్యాలయాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.
అనంతరం పట్టాదారు చిటిమెల రవి మాట్లాడుతూ,
తనకు చెందిన సర్వే నెంబర్ 53 పట్టా భూమిలో మూడు గజాలు ఆక్రమించి, సెట్?బ్యాక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతోనే కేయూడీఏ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ భూమిని రక్షించాలని ఆయన కోరారు.

# పోలీసుల ఆధ్వర్యంలో గుంపుల గ్రామములో అరెల్వ్ అలైవ్






ఓదెల/ పెద్దపల్లి జనవరి 19(అక్షరం న్యూస్) పోత్క పల్లి
పోలీస్ స్టేషన్ పరిధిలో గుంపుల గ్రామంలో అరెల్వ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా
విస్తృత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, గుంపుల గ్రామములో ని ఎస్సీ కాలనీ వద్ద మూల మలుపు ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, మూలమలుపు వద్ద ఇరువైపులా నుంచి వచ్చే వాహనాలు కనపడే విధంగా చెట్ల కొమ్మలను కొట్టివేయడంచెట్లపొదలను కొట్టివేయడం జరిగింది అదే విధంగా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయటం జరిగింది అని, మరియు గూడెం కెనాల్ వద్ద మూల మలుపు ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, మూలమలుపు వద్ద ఇరువైపులా నుంచి వచ్చే వాహనాలు కనబడ విధంగా చెట్ల కొమ్మలను కొట్టివేయడంచెట్లపొదలను కొట్టివేయడం జరిగింది అదే విధంగా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయటం జరిగింది అని, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ ప్రయాణికులు సీట్?బెల్ట్ వినియోగించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రతి ఒక్కరూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడం సాధ్యమవుతుందని వివరించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆటో డ్రైవర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పురపాలనలో మారనున్న ముఖచిత్రం....

## రిజర్వేషన్ లతో తలకిందులైన నేతల రాతలు

బెల్లంపల్లి, అక్షరం న్యూస్ జనవరి 19

ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో చక్రం తిప్పాలని ఉవ్విళ్ళూరిన నేతల బడా నేతల ఆశలు రిజర్వేషన్ లతో అడి ఆశలయ్యాయ్

బెల్లంపల్లి మున్సిపల్ వార్డు, చైర్మన్తో సహా అన్ని స్థానాల రిజర్వేషన్లు ప్రకటించారు. దీంతో పదవిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నేతలు తీవ్ర నిరాషకు గురయ్యారు. 34వార్డుల రిజర్వేషన్లలో మెజార్టీగా స్థానాలు తలకిందులయ్యాయి. 12వార్డు ఎస్టీ జనరల్, ఎస్సీ 10, బీసీ 6, వార్డులు, 17 వార్డులను జనరల్ కి కేటాయించారు. ఈ రిజర్వేషన్లు ఆశావహుల లను ఒక్కసారిగా నిరాశపర్చాయి. మళ్ళీ ఆలోచలో పడేశాయి.

ఈ రిజర్వేషన్లు వారి రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పవచ్చు. పక్క వార్డుల పై దృష్టి పెట్టాలల్సిన పరిస్థితీ దాపరించింది. అదికూడా లాభిస్తాదనే గ్యారంటీ లేదు. ఒక్కసారిగా అంతాఆగమ్య గోచరంలో పడిపోయారు. గతం చైర్మన్ పీఠం ఎస్సీ మహిళ ఉండ గా మారిన రిజర్వేషన్ ప్రకారం బిసి మహిళా జనరల్ అయింది. దాదాపు అన్ని స్థానాల రిజర్వేషన్లు మార్చారు.

- వార్డుల వారీగా మారిన రిజర్వేషన్లు..

వార్డు నెం. 1 ఎస్సీ (డబ్ల్యూ), వార్డు నెం.2, ఎస్సీ (జి),వార్డు నెం.3,యుఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.4,ఎస్సీ (డబ్ల్యు),వార్డు నెం.5,యుఆర్ (జీ),వార్డు నెం.6,యుఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.7,యుఆర్ (జీ), వార్డునెం.8,యుఆర్ (జీ),వార్డు నెం.9,ఎస్సీ (జీ),వార్డు నెం. 10, బీసీ (డబ్ల్యూ),వార్డు నెం.11,యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.12,ఎస్టీ (జీ), వార్డు నెం.13, బీసీ (జీ), వార్డు నెం.14, ఎస్సీ (జీ), వార్డు, నెం.15, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.16 బిసి (జీ),వార్డు నెం.17,



బీసీ (జీ), వార్డు నెం.18 బీసీ (డబ్ల్యూ), వార్డు నెం.19, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.20, యుఆర్ (జీ), వార్డు నెం.21 యుఆర్జీ, (జి), వార్డు నెం.22, ఎస్సీ (డబ్ల్యూ),

వార్డు నెం.23, ఎస్సీ (డబ్ల్యూ), వార్డు నెం.24 ఎస్సీ (డబ్ల్యూ), వార్డు నెం.25, యుఆర్ (డబ్ల్యు), వార్డు నెం.26, ఎస్సీ (జీ), వార్డు నెం.27, ఎస్సీ (జీ), వార్డు నెం.28, యుఆర్ (జీ), వార్డు నెం.29, యుఆర్ (జీ), వార్డు నెం.30, బీసీ (డబ్ల్యూ), వార్డు నెం.31, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.32,యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.33, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.34, యుఆర్ (జీ) ఉన్నాయి. ఇదిలా ఉండగా రిజర్వేషన్ల పై వాడివేడిగా చర్చ జరుగుతోంది. ఆశావహులు, మాజీ కౌన్సిలర్ల రిజర్వేషన్లు తీరుపై మాట్లాడుకోవడం చర్చనీంశం అయింది.

## పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావుని పరామర్శించిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు .

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 19 / అక్షరం న్యూస్ –:
కొత్తగూడెం నియోజకవర్గం, పాల్వంచ పరిధిలోని పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ప్యాక్చరై చికిత్స పొంది సోములగూడెం వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా నాగాసీతారాములు వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని అధైర్య పడవద్దు పార్టీ మీకు అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు . వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్రావు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, జిల్లా ఓబీసీ సెక్రటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్ ఉన్నారు.



## ఆలయంలో ఫోటోగ్రఫీ టెండర్ పెట్టాలని ఎగ్జిక్యూటివ్ అధికారికి వినతి పత్రం



**ఓదెల/పెద్దపల్లి జనవరి 19(అక్షరం న్యూస్)**

ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో గత 10 సంవత్సరాల నుండి ఫోటోగ్రఫీ ఎలాంటి టెండర్ వేయకపోవడం ఆలయానికి వచ్చే ఆదాయం నష్టపోవడం జరుగుతుందని మల్లికార్జున ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున ఫోటోగ్రఫీ టెండర్ పెట్టాలని ఈవో బి సదయ్య కు వినతిపత్రం ఇచ్చారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఎలాంటి టెండర్ లేకుండా హిస్టారికల్ గా ఆలయానికి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతున్నా ఆలయానికి ఆలయం చేకూర్చే ఫోటోగ్రఫీ వెంటనే టెండర్ పిలవాలని లేకపోతే ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు గత మొదటి వారంలో ఫోటోగ్రాఫర్ ని లడ్డుని జతపరిచి పత్రిక ప్రకటన చేయించి మళ్లీ ఆ రెండిటిని తొలగించడం ఏమిటని దీని వెనక ఆంతర్యం ఏమిటని నిలదీశారు ఆలయంలో ఎలాంటి నియమ నిబంధన లేకుండా హిస్టారీట్గా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ల డ్డూలను ఫోటోగ్రఫిని టెండర్ నిర్వహించి ఆలయానికి ఆదాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ గౌరవ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ అధ్యక్షులు తోట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రామచంద్రం కోశాధికారి రావుల రాజు నాగపురి రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు

## శిక్షణ తరగతులకు బయలుదేరిన సర్పంచ్లు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 19(అక్షరం న్యూస్)
మండలంలో ని 22 గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికైన నూతన సర్పంచ్ లకు ప్రభుత్వం శిక్షణ తరగతులను నిర్వహిస్తుంది శిక్షణ తరగతులకు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులకు బయలుదేరారు గ్రామ పంచాయతీకి వచ్చే ఎన్నిక లు ఎలా ఖర్చు పెట్టాలి ఎలా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి ఏ నిధులు ఎలా వస్తాయి అనేదానిపై ప్రతి అంశంపై ప్రభుత్వం క్లుప్తంగా వివరణ ఇస్తుందని దానికి అనుగుణంగా వెళ్లిపోకుండా సర్పంచులు తమ విధులను నిర్వహించేందుకు రుచి చేయాలని పలువురు భాష బావ వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం
## గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 19**

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎసచవతీతీచం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 2026 జనవరి 19వ తేదీ నుండి 2026 జనవరి 23వ తేదీ వరకు, 2026 ఫిబ్రవరి 3వ తేదీ నుండి 2026 ఫిబ్రవరి 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం నుండి ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు.
గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్?లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్?ఎస్?పీఎస్ పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు.జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు.సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా,గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు తదితరులు పాల్గొన్నారు.

## “మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాదు,

# ఒక కుటుంబం మొత్తపు జీవితాన్ని నాశనం చేస్తుంది”





- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- ఎన్టిపిసి ఏరియాలో బ్లాక్ స్పాట్ల సందర్శన -- రోడ్ సేఫ్టీ, డ్రంక్ అండ్ డ్రైవింగ్?పై అవగాహన కార్యక్రమాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

“మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాదు, ఒక కుటుంబం మొత్తపు జీవితాన్ని నాశనం చేస్తుంది” అని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘అరైవ్ -- అలైవ్’ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐదవ రోజున బ్లాక్ స్పాట్ల సందర్శన, రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవింగ్?పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్, పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి మేడిపల్లి సెంటర్ వద్ద ఉన్న బ్లాక్ స్పాట్?ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్?లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలు,





అనర్థాలపై అవగాహన కల్పించారు.సీపీ గారు మాట్లాడుతూ, పెద్దపల్లి--మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ అధికారులు మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్లను సందర్శించి, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తితో పాటు ఒక కుటుంబం మొత్తం జీవితం ఎలా ప్రభావితమవుతుందో ప్రజలకు, వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై కూడా సవివరంగా తెలియజేశారు.మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష లేదా సామాజిక సేవ (సోషల్ సర్వీస్) విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్?బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడిపితే ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు.మద్యం సేవించి రాంగ్ రూట్?లో వాహనం నడపడం, సిగ్నల్ జంపింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు మరియు వాటిపై తీసుకునే చట్టపరమైన చర్యల గురించి తెలియజేశారు. మత్తులో అతివేగంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ముప్పు అని స్పష్టం చేశారు.మద్యం సేవించి వాహనం నడిపితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదం జరిగితే, అది హత్యకు సమానమైన నేరం (జబశ్రీజుఖఎశ్రీవ ఎశీఎఱఛఱసవ చీశీ ్‌ాఎశీబఎఱఅస్త్ర శీ వీబతీసవతీ) కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి అయితే, శిక్ష పడిన పక్షంలో సస్పెన్షన్ చర్యలు తప్పవని తెలిపారు. సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ డిసిప్లిన్ పాటించడం ఎంత ముఖ్యమో కూడా వాహనదారులకు వివరించారు.మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన మరియు కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావం గురించి ప్రజలకు, వాహనదారులకు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్ కిరణ్, ట్రాఫిక్ ఎస్సై హరీశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో

# బహుజన్ సమాజ్ పార్టీలోకి నూతన కార్యకర్తల చేరిక

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నేడు నూతన కార్యకర్తల చేరిక కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన ప్రముఖ బీజేపీ నాయకుడు మేకల మహేందర్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు కార్యకర్తలు పల్లికొండ శ్రీకాంత్, కోడి శివప్రసాద్, మేకల శ్రీకాంత్ కూడా బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు.బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరికిల్లా రాజనర్సయ్య వీరికి పార్టీ నీలిరంగు జెండా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం రామగుండం నియోజకవర్గ ఇన్?చార్జి జింక ఉదయ్ మరియు నియోజకవర్గ అధ్యక్షుడు జనగామ లింగయ్య అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరికిల్లా రాజనర్సయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్?ఎస్ పార్టీల నాయకులు ప్రజలకు అన్యాయాలు చేస్తూ, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా స్వార్థ ంా జ కీ య ్ ా లు కొ న సా గి స్తు న్నా ర ని విమర్శించారు. ఈ పరిస్థితులను గమనిస్తున్న తెలంగాణ ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీలో పెద్ద సంఖ్యలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తె లి పా ర ు . అ లా గే , రామగుండం కార్పొరేషన్ పరిధిలో 2020లో జరిగిన ఎన్నికల్లో 50 డివిజన్లలో వివిధ పార్టీల నుంచి గెలిచిన నాయకులు ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయకుండా తమ స్వప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. 2026 సంవత్సరంలో డిలిమిటేషన్ ప్రకారం రామగుండం కార్పొరేషన్?ను 60 డివిజన్లుగా విస్తరించారని, ఈ 60 డివిజన్లలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులు పోటీ చేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.రామగుండం



కార్పొరేషన్ పరిధిలో ప్రధాన నాలుగు పార్టీలలో బహుజన్ సమాజ్ పార్టీ కూడా ఒకటిగా నిలిచిందని, రాబోయే ఎన్నికల్లో 60 డివిజన్లలో పూర్తి స్థాయిలో పోటీ చేస్తామని నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు జనగామ లింగయ్య, జనరల్ సెక్రటరీ మారపల్లి రవికుమార్, నియోజకవర్గ సెక్రటరీ జనగాం మల్లేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐద్వా మహాసభల జయప్రదం కోరుతూ జెండా ఆవిష్కరణ ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం గోపాలపేట గ్రామం లో మహిళా సంఘం శాఖ ఆధ్వర్యంలో ఐద్వాజాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ సీనియర్ మహిళా సంఘ నాయకురాలు దొడ్డపిండి నారాయణమ్మ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా గోపాలపేట శాఖ కార్యదర్శి పారసాని లత అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా నాయకురాలు సేలం పరిశీలమ్మ మాట్లాడుతూ మహిళా సమస్యలను పరిష్కరించడం కోసం మహిళా సంఘం ఏర్పడిన నాటినుండి అనేక మహిళా సంఘం పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నదని ఈ సందర్భంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేయాలని అన్నారు. ఈ నెల 25వ తారీకున హైదరాబాదులో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ సభల్లో మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం విజయ లక్ష్మి గార్లపాటి యశోద మన్నెం కళావతి సోద తులసమ్మ వేద విజయమ్మ ఎల్లంకి లక్ష్మి తాళ్ల సులోచన దాచేపల్లి తిరుపతమ్మ గోగుల జానకమ్మ గుమ్మ పుల్లమ్మ మాచారపు సునీత కొమ్మూరి లీలావతి పేరసాని లాలమ్మ కూచిపూడి చందన కూచిపూడి కవిత గోసు రేణుక ఎస్నపల్లి లిల్లీ సోదా కళ్యాణి ఇస్నేపల్లి తిరుమల పెసర మల్లీ విజయ గోసు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి లో బ్లాక్ స్పాట్స్ పరిశీలన

- ప్రమాదాల నివారణపై చర్యలు



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 19 అక్షరం న్యూస్

రోడ్డు ప్రమాదాల నివారినే ప్రధాన లక్ష్యంగా సురక్షితంగా గమ్యస్థానాలకి ప్రతి ఒక్కరు చేరుకోవాలని ఉద్దేశంతో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి, అప్పన్నపేట, గొల్లపల్లి--ఎక్స్ రోడ్ మరియు పెద్దపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్?ను పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ అనిల్ కుమార్ గారు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ వంశీ హెచ్.కే.ఆర్ హైవే అథారిటీ సిబ్బందితో కలిసి సందర్శించి జరిగిన ప్రమాదాల గల కారణాలపై విశ్లేషించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను అధ్యయనం చేసి, భవిష్యత్తులో ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. రోడ్డు మార్కింగ్?లు, సైన్?బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ వంటి భద్రతా చర్యలను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు.రోడ్డు భద్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టు సోదరులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ నర్రశాల పల్లి కి చెందిన జర్నలిస్టు మామిడి కుమార స్వామి-సత్యనారాయణ రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ సోమవారం పరామర్శించారు.వారి తండ్రి మామిడి రాయలింగు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. కాగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంటనే బీఆరచవతీతీచస్ పార్టీ, కనాయకులు నారాదాసు మారుతీ, పర్లపల్లి రవి తదితరులు ఉన్నారు.

## వాసన్ ఐ కేర్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్యం



శేరిలింగంపల్లి ప్రతినిధి

చందానగర్ పరిధిలో గల వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ తెలంగాణ మెడికల్ డైరెక్టర్ రతన కుమార్, జీఎమ్. నవీన్, ఆపరేషన్ మేనేజర్స్ అభిలాష్, సందీప్ ల ఆధ్వర్యంలో కంటి చూపు ఎంత విలువైనదో తెలియపరుస్తూ, కంటి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసన్ ఐ కేర్ లో ఉచితంగా కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్, కళ్ళజోడులు, మెడిసిన్స్ ఇవ్వబడునని ఈ అవకాశం ఫిబ్రవరి18 వరకు ఉంటుందని అన్నారు. సోమవారం వాసన్ ఐ కేర్ యజమాన్యం ఈ సమాచారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ... ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలామంది ఆటోడ్రైవర్లు, బస్సు డ్రైవర్లు ఇతర వృద్ధులు కంటి శుక్ల సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో వారికి ఉచిత సేవ చేయడం మా భాగ్యమని వాసన్ ఐ కేర్ యాజమాన్యం పేర్కొన్నారు. ముఖ్యంగా డ్రైవర్లు తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోవాలంటే వారికి కంటిచూపు బాగుండాలని, యాక్సిడెంట్లకు తావు లేకుండా సురక్షిత ప్రయాణం ఉండాలనేది మా ముఖ్య సంకల్పమని వాసన్ ఐ కేర్ యజమాన్యం పేర్కొన్నది. ఇందుకు వారు నేరుగా చందానగర్ బ్రాంచ్ కి వచ్చి కంటి శుక్ల పరీక్షలు చేయించుకుని దానికి సంబంధించిన వైద్యం చేయించుకోవాలని అన్నారు. ఆపరేషన్ కు అయ్యే ఖర్చు లైన్స్ క్లబ్ వారి సౌజన్యంతో, వివిధ సంస్థలు, ట్రస్టులు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయడం వలన పేషెంట్లకు ఉపశమనంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే వివిధ సంస్థలు ముందుకు వచ్చి పేషెంట్లకు భరోసా ఇస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పరిమిత సమయంలో వాసన్ ఐ కేర్ వారి సేవలు ఉపయోగించుకోవాలని యజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.



# గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 5 రోజుల పాటు నూతన సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం
- మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-19 అక్షరం న్యూస్

నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం పెద్ద కాల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సంవత్సరాల పాటు పని చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచ్ లు అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ లకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు , చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 19 అక్షరం న్యూస్

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన చీకటి పోచాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. శ్రీలత, గత పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాస్ నిధుల దుర్వినియోగం చేశారని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ భారాస పార్టీ అధ్యక్షులు రమేష్ గ్రామంలో మంజూరు చేసిన 33 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పించ గా పీడీ హౌసింగ్ కు రాస్తూ విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణం చింతలవాడ కు చెందిన ఎం.డి.వాజిద్ అలీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక

# నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్న తెలంగాణ నాయకులు







జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

న్యూఢిల్లీ బీజేపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే నామినేషన్ ప్రక్రియ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీ నితిన్ నబీన్ సిన్హాను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకునేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు మద్దతుగా నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి డా. కె. లక్ష్మణ్?కు సమర్పించారు.తెలంగాణ రాష్ట్రం తరఫున బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలో, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో 18 మంది ప్రతినిధులు నామినేషన్ ప్రక్రియలో పాల్గొని కేంద్ర కార్యాలయంలో నామినేషన్ పత్రాలను అధికారికంగా సమర్పించారు.ఈ ప్రక్రియలో తెలంగాణ నుంచి ప్రతినిధిగా హాజరైన ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ మాట్లాడుతూ, "రెండు దశాబ్దాల క్రితం కోల్ బెల్ట్ ప్రాంతం నుంచి సాధారణ కార్యకర్తగా నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఈరోజు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ఎన్నికా ప్రక్రియలో భాగస్వామిగా ఉండి నామినేషన్ సమర్పించే అవకాశం దక్కడం ఎంతో గర్వకారణం. బీజేపీ లాంటి ప్రజాస్వామ్యబద్ధమైన పార్టీలోనే ఇలాంటి అవకాశాలు సాధ్యమవుతాయి" అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు:బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుకేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిబీజేపీ తెలంగాణ ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డిశాసనసభ్యుడు పాయల్ శంకర్ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, అంజిరెడ్డిబీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, తమిళనాడు--కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డిబీజేపీ సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డిబీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గీతామూర్తిరాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శులు దుగ్యాల ప్రదీప్ కుమార్, ప్రేమేందర్ రెడ్డికుమారి బంగారు శృతిఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్తదితర నాయకులుఈ నాయకులందరూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసి, జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యారు.ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన భారతీయ జనతా పార్టీ, పార్టీ నియమావళి ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నికా విధానాన్ని పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యానికి ఈ నామినేషన్ ప్రక్రియ ఒక స్పష్టమైన ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం బీజేపీ అంతర్గత ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరోసారి చాటిచెప్పిందని, దేశవ్యాప్తంగా కార్యకర్తలకు ఇది ప్రేరణగా నిలుస్తుందని నాయకులు వెల్లడించారు.

## ఫ్రీ ఇసుక సప్లయికి సహకించిని ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు.. రామగుండంలో ఇక ఉచితంగా ఇసుక రవాణా




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం లోని ఇండ్లు నిర్మించుకునే వారికి తక్కువ ధరకే ఇసుక సప్లయి చేయాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ ఆలోచన మేరకు ఫ్రీ ఇసుక సప్లయి సోమవారం ప్రారంభమైంది.ఈ మేరకు సోమవారం గోదావరిఖని,ఎన్టీపీసీ,రామగుండం కు చెందిన ట్రాక్టర్లు ఓనర్లు మంత్రులకు,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగ ట్రాక్టర్ అసోసియోషన్ ప్రెసిడెంట్స్ దేవేందర్ రెడ్డి,గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ.ఈ ప్రాంతంలో ఇండ్లు నిర్మించుకునే వారికి రూ1500లకు ఇసుక సప్లయి చేస్తామన్నారు.ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరు సహకించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఫ్రీ ఇసుక పాలసి వలన రెండు వేల మంది లేబర్ కుటుంబాలకు జీవనోపది దోరుకుందన్నారు.ఫ్రీఇసుక పాలసికి సహకించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు మేకల పోషం ,మంథని శివ కుమార్,జోన్నల రమేష్,కుసుమ వేంకటేష్,కుమార స్వామి,లడ్డు యాదవ్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్ ...

- ఇంచార్జి ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.
- కాంగ్రెస్ అంటే పేదల పార్టీ,ఇలాంటి పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్న డాక్టర్. సూరంజన్



కరీంనగర్/ జమ్మికుంట /జనవరి 19/అక్షరం న్యూస్:

మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజూరాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు.హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని డాక్టర్ సురంజాన్ అన్నారు.

## అక్షరం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రణవ్

- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న పత్రిక అక్షరం దినపత్రిక



- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

కరీంనగర్/హుజురాబాద్/జనవరి 19/అక్షరం న్యూస్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పత్రిక అక్షరం దినపత్రిక అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున అక్షరం దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో అక్షరం పత్రిక ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి. సౌడమల్ల యోహాన్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఏ భానుచందర్,ఎండి కాజా ఖాన్, నాయకులు కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వాస్తవ సమాచారం అందించడంలో పత్రికలది కీలక పాత్ర

- హుజురాబాద్ ఏసిపి వి మాధవి.
- అక్షరం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసిపి




కరీంనగర్/హుజురాబాద్/జనవరి 19/అక్షరం న్యూస్: ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో పత్రికలవి పత్రికలవి కీలకపాత్ర అని హుజురాబాద్ ఏసిపి వి మాధవి అన్నారు. సోమవారం రోజున అక్షరం దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఎసిపి మాధవి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులు అందించిన సమాచారాన్ని పత్రికల్లో ప్రచురించి ప్రజలను చైతన్య ప్రాచటంలో అక్షరం పత్రిక కీలక భూమిక పోషిస్తుందని ఏసిపి మాధవి అన్నారు. గ్రామాలలో ప్రజలు అవగాహన రాహిత్యంతో సైబర్ నేరాలకు బలి అవుతున్నారని సైబర్ నేరగాళ్ల అట్లా ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా అధికారుల సూచనలను ప్రజలకు తెలిసే విధంగా పత్రికలు సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జ్ సౌడమల్ల యోహాన్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నాయకులు ఎండి కాజా ఖాన్, డివిజన్ నాయకులు కందుకూరి రాజు, రచ్చ రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజ క్షేమమే ఎఐసిసి లక్ష్యం..

- క్రైస్తవుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలిస.
- మత సామరస్యతే దేశ అభివృద్ధికి మూలం ..
- రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా/ జనవరి 19 (అక్షరం న్యూస్)

క్రైస్తవ సమాజం యొక్క సర్వతోముఖాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఎఐసిసి) నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోశ్ కుమార్ అన్నారు. పట్టణంలో దైవజనులు జి జాన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన క్రైస్తవ నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ క్రైస్తవ సమాజం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దేశాభివృద్ధిలో క్రైస్తవ సమాజం కీలక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, సేవా కార్యక్రమాల ద్వారా క్రైస్తవులు దేశ నిర్మాణంలో భాగస్వాములవుతున్నారని తెలిపారు. అయినప్పటికీ, ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో క్రైస్తవ సమాజానికి చేరడం లేదన్న ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన క్రైస్తవులకు సక్రమంగా అందేలా ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని రెవరెండ్ ఏనోశ్ కుమార్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పేద క్రైస్తవ కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాల్లోని మైనారిటీ వర్గాలు ఇంకా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, నివాసం, సామాజిక భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు.



"గ్రామ క్షేమమే దేశ క్షేమం" అనే భావనతో క్రైస్తవ సమాజం నిరంతరం దేశ శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థిస్తోందని ఆయన తెలిపారు. క్రీస్తు చూపించిన ప్రేమ, క్షమ, సమాధానం, శాంతి మార్గమే క్రైస్తవ్యం యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ద్వేషం, విభేదాలకు తావులేకుండా అన్ని మతాల మధ్య సామరస్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.




దేశంలో మత సామరస్యత నిలబడితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. క్రైస్తవులు ఇతర మతాలను గౌరవిస్తూ, శాంతియుత జీవనానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. అయితే, కొన్ని సందర్భాల్లో క్రైస్తవ సమాజంపై జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితుల్లో క్రైస్తవులు ఐక్యతగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని రెవరెండ్ ఏనోశ్ కుమార్ పిలుపునిచ్చారు.



ప్రతి సమస్యను సంఘటితంగా, శాంతియుతంగా పోరాడుతూ పరిష్కరించుకోవాలని సూచించారు. ఎఐసిసి ఆధ్వర్యంలో క్రైస్తవ సమాజ హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రైస్తవ సమాజ సమస్యలను గంభీరంగా పరిగణించి, న్యాయమైన నిర్ణయాలు తీసుకుంటేనే సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సమక్షంలో ఎఐసిసి పొలిటికల్ వింగ్ జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లివైరా మండల కమిటీ ఎన్నికలి :అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ మండల అధ్యక్షులుగా కె ప్రభుదాస్,వైస్ ప్రెసిడెంట్ వర్ధన్ రావు, జనరల్ సెక్రటరీ ఎం జాషువా, జాయింట్ సెక్రటరీ ఇశ్రాయేలు, కోశాధికారి జి విజయ చక్రవర్తి, గౌరవ అధ్యక్షులు జయరాజు,ప్రేయర్ సెల్ మండల అధ్యక్షులు సిహెచ్ పాల్ రాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె రాజేష్, ఎలీషా, జాయ్ సన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశ అనంతరం కొనిజర్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పి బెంజిమెన్, ఉపాధ్యక్షులు డిఎం దాసు, ప్రధాన కార్యదర్శి ఇర్మియా జాన్, జాయింట్ సెక్రెటరీ కే సమూయేల్, కోశాధికారి ఏ సాల్మన్ రాజు, సలహాదారులు కే తిమోతి, పి జాన్ పాల్, గౌరవ అధ్యక్షులు కే ప్రసాద్, మీడియా సెల్ అధ్యక్షులు పి యేషయా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, జిల్లా నాయకులు తేళ్ల ఎబినేజర్, దాసరి శ్రీనివాసరావు, కన్వీనర్ కెనడి రాజు లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం ప్రధాన కార్యదర్శి రాయల తిమోతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆధూరి రాజశేఖర్, ఎం మేషేక్, వినోద్, దాసు, రెండు మండలాల దైవ సేవకులు పాల్గొన్నారు.



# గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సర్పంచ్లు పాలన సాగించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా /హాజపూర్ /జనవరి 19 /అక్షరం న్యూస్ గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు తమ పరిపాలనను సాగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లాలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్?లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్?లదేనని గుర్తు చేశారు. పంచాయతీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి



చేయాలని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, నిబంధనలు, నిర్వహణ అంశాలలో సర్పంచ్?లు పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు, అభివృద్ధి ప్రణాళిక తయారీ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, రికార్డుల నిర్వహణ మరియు డిజిటల్ సర్వీసులపై సర్పంచ్?లకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాసేవలో పారదర్శకత, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, స్వచ్ఛ భారత్, హరిత హారం వంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు ఈ శిక్షణ ఎంతో తోడ్పడుతుందని, నిర్ణీత సమయంలో సర్పంచ్?లందరూ తప్పనిసరిగా హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, చెన్నూర్, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అనిల్, శ్రీనివాస్, పి. వెంకటేష్, మహేష్, పంచాయితీ కార్యదర్శులు, డి.పి.ఎం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవో జిల్లా డైరీ, క్యాలెండర్?ను ఆవిష్కరించిన కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల / జనవరి 19 /అక్షరం న్యూస్ –

మంచిర్యాల జిల్లా టీఎన్జీవో (ఎచీ+ూ) సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్?ను జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ ఐఏఎస్ గారు సోమవారం ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్?లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టీఎన్జీవో జిల్లా శాఖ రూపొందించిన క్యాలెండర్, డైరీ చాలా బ్రహ్మాండంగా ఉన్నాయని అభినందించారు. డైరీలో పొందుపరిచిన సమాచారం ప్రభుత్వ ఉద్యోగులకు వారి విధి నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ.. డైరీ ఆవిష్కరణకు సహకరించిన గౌరవ కలెక్టర్?కు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం తమ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, అంజయ్య, కేజియా రాణి, పద్మలత, నరేందర్, శ్రీధర్ రాజు, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్ పాల్గొన్నారు. మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్, కుమార్, మోసిన్, ప్రణవానందు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్), జనవరి 19:

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదిగి కన్న తల్లిదండ్రులతో పాటు చదువుకున్న పాఠశాలకు తగిన గుర్తింపు తీసుకరావాలని వెల్ది సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మం డలంలోని వెల్ది మోడల్ స్కూల్ తో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆమెతో పాటు పంచాయతీ పాలక వర్గం సందర్శించి పాఠశాలలలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నవ స్యలను పరిష్కారించడానికి, విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించడానికి ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో కృషి చేస్తానని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, వార్డు సభ్యులు రాపాక శ్రీనివాస్, జీడికంటి నాగరాజు, కావటి చందు, సింగపురం అబిల్, పంచాయతీ కార్యదర్శి కవిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం కార్పొరేషన్ ను చేజిక్కించుకుంటాం

- అర్హులకే కాంగ్రెస్ టికెట్.
- కార్పొరేటర్ ఆశా వాహుల నుండి దరఖాస్తులు తీసుకున్న డీసీసీ.



భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / జనవరి 19 / అక్షరం న్యూస్ -: రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అర్హులైన వారికి టికెట్ ఇచ్చి వారిని గెలిపించి కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, సహకారంతో స్థానిక నాయకుల సమన్వయంతో కొత్తగూడెం కార్పొరేషన్ పై మూడు రంగుల జెండా ఎగరేస్తామన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ లలో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న పలువురు నాయకుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎంతమంది ఆశావాహులున్నప్పటికీ పోటీ చేసేది ఒక్కరే కాబట్టి, పార్టీ టికెట్ ఎవరికిచ్చిన వారి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దామమని పిలుపునిచ్చారు. డివిజన్ లో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, కార్పొరేటర్, మేయర్ పీఠం గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆమె స్పష్టం చేశారు.

## వైరా రిజర్వాయర్‌ను సందర్శించిన...

# తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి



- **ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి/19 వైరా(అక్షరం



న్యూస్)

వైరా రిజర్వాయర్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ కార్మిక చైర్మన్ కే శ్రీనివాసరెడ్డికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ ప్రాంతంలోని మిషన్ భగీరథ బోడెపుడి సుజల స్రవంతి మంచినీటి పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబులు కట్టించిన వైరా రిజర్వాయర్ రైతులకు కల్పతరువు లాంటిదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ కు కృష్ణ గోదావరి జలాలను అనుసంధానం చేయటం వలన సాగునీరు త్రాగునీరు అందించటంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని




అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణ గోదావరి



జలాలు సాగు నీటి వినియోగంలో వాటాల వద్ద ఘర్షణలు లేకుండా వృధాగా పోతున్న నీటిని లిఫ్ట్ ఇరిగేషన్లు ప్రాజెక్టులు నిర్మాణాలు చేపట్టి రైతులకు




ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరారు. నీరు ఉన్నచోటనే సంస్కృతి సంపద ఉంటుందనీ అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి కృష్ణ జలాలను వినియోగించుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామనారాయణ రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ ను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సంఘం నాయకులు ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు అక్కి శెట్టి రవితేజ, సూతకాని శ్రీకాంత్, గొల్లమందల విజయ్, దేవబత్తిని సీతారాములు, ప్రశాంత్, మహేష్, నాగరాజు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




# చెన్నూర్ ప్రగతి పథంలో మరో మైలురాయి రూ. 47 కోట్లతో ఏటీసీకి భూమిపూజ

- **యువతకు సాంకేతిక నైపుణ్యం.. ఉపాధియే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి గడ్డం వివేకానంద**
- **రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన: జిల్లా ఇన్?చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**
- **మహిళా సంఘాలకు రూ. 76 లక్షల చెక్కుల పంపిణీ**




మంచిర్యాల జిల్లా /చెన్నూర్ /జనవరి 19 /అక్షరం న్యూస్ –

ప్రజలతో మమేకమై, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరువ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



అన్నారు. సోమవారం చెన్నూర్ మండల కేంద్రంలో రూ. 47 కోట్ల 11 లక్షల భారీ వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్?డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్?చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి మంత్రి వివేకానంద ఘనంగా భూమిపూజ నిర్వహించారు.

### నైపుణ్యంతోనే నవ సమాజ నిర్మాణం

ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేకానంద మాట్లాడుతూ, యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో అత్యాధునిక సాంకేతిక శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధి దిశగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. చెన్నూర్ నియోజకవర్గంలో రూ. 40 కోట్లతో రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టామని వివరించారు. దశాబ్ద కాలంగా పెండింగ్?లో ఉన్న రేషన్ కార్డుల సమస్యను పరిష్కరించి, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్నామని తెలిపారు.

### విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్న మంత్రి..

సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, చెన్నూర్?లో 100 పడకల ఆసుపత్రి మరియు డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం పేదలకు వరమని పేర్కొన్నారు.

### రైతు, మహిళా పక్షపాతి మన ప్రభుత్వం



?జిల్లా ఇన్?చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులకు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచామని, రైతు భరోసా, భీమా పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.

### క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు

కార్యక్రమంలో భాగంగా మంత్రులు 214 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 76,65,430 విలువైన చెక్కులను అందజేశారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు మంజూరు చేయడంపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో ముదిరాజ్ భవనం, సీసీ రోడ్లు మరియు ఆస్పిరేషన్ టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఏటీసీ పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్ వైర్ దొంగతనం కేసులో పాత నేరస్తుడి అరెస్టు




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ, అంతర్గాం, కమాన్?పూర్ మరియు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ట్రాన్స్?ఫార్మర్లలో రాగి తీగలు (కాపర్ వైర్) దొంగతనం చేస్తున్న పాత నేరస్తుడిని సోమవారం ఎన్టీపీసీ పోలీసులు అరెస్టు చేశారు.సంజయ్ గాంధీ నగర్?కు చెందిన గుర్రాల చంటి అనే వ్యక్తి ఈ ప్రాంతాల్లో గత కొంతకాలంగా వరుసగా ట్రాన్స్?ఫార్మర్లలోని కాపర్ వైర్లు దొంగిలిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇతనిపై ఇప్పటికే 10 దొంగతనం కేసులు నమోదు అయి ఉండగా, ఈరోజు ఎన్టీపీసీ ఎస్?ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అతనిని అదుపులోకి తీసుకుంది.అరెస్టు అనంతరం నిందితుడి వద్ద నుంచి సుమారు 100 కేజీల కాపర్ వైర్ స్వాధీనం చేసుకున్నారు. అవసరమైన విచారణ పూర్తిచేసిన అనంతరం నిందితుడిని రిమాండ్?కు తరలించారు.ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎన్టీపీసీ ఎస్?ఐ ఉదయ్ కిరణ్?తో పాటు కానిస్టేబుళ్లు జగ్గశ్రీను, అంజి, రమేష్?లను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. వారి సమర్థవంతమైన దర్యాప్తు, అప్రమత్తత కారణంగానే నిందితుడిని పట్టుకోవడం సాధ్యమైందని అధికారులు ప్రశంసించారు.ప్రజా ఆస్తులను కాపాడటంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని, ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# ఉపాధీ హామీ పనులను పరిశీలించిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శృతి ఓజా



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 19:

మండలంలోని నిడిగొండ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు చేస్తున్న మట్టి పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శృతి ఓజాతో పాటు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం పరిశీలించి రోజుకు రూ.307 అందుతున్నాయా.. లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందుఎంపిడివో కార్యాలయాన్ని సందర్శించి కంప్యూటర్ కేంద్రాన్ని తనిఖీ చేయడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు సకాలంలో కూలీ డబ్బులు చెల్లిస్తున్నారా.. లేదా అని ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో డిఆర్డీవో వసంత, ఏడీఆర్డీవో చంద్రశేఖర్, డిఎల్పివో వెంకట రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, జనవరి – 19 (అక్షరం న్యూస్):

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మొత్తం దరఖాస్తులు 109 వచ్చాయి.ఈ సందర్బంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

### పరిహారం చెక్కు అందించిన ఇంచార్జి కలెక్టర్

సెర్ప్ లో సీసీ గా విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిహారం చెక్కును అందజేశారు. ఇల్లంతకుంట మండలంలో సెర్ప్ లో సీసీ సదయ్య మరణించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ స్త్రీనిధి ద్వారా రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కును సదయ్య భార్య మంద సరళ కు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈకార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ గీత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, స్త్రీనిధి ఆరచవతీతీచం భూ కైలాస్ పాల్గొన్నారు.



# ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-19 అక్షరం న్యూస్

జిల్లాలో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహార చెల్లింపులు జిల్లా స్థాయిలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వానికి పరిహార ప్రతిపాదనలు కూడా ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు.ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ స్కాలర్ షిప్ లకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునెలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం పెండింగ్ ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల స్థితిగతుల గురించి కలెక్టర్ రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తించిన చెరువులు, రిజర్వాయర్ల అభివృద్ధికి చర్యలు

- శాఖతో కలిసి కార్యాచరణ
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, జనవరి - 19(అక్షరం న్యూస్):

జిల్లాలో గుర్తించిన చెరువులు, రిజర్వాయర్ల (వెట్?ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ, నీటి పారుదల, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ..చెరువులు, రిజర్వాయర్ల (వెట్?ల్యాండ్స్)సహజంగా నీరు నిల్వ ఉండే తడిసిన భూములు ప్రకృతి సమతుల్యతకు కీలకమని, ఇవి భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పలు వెట్?ల్యాండ్స్?ను గుర్తించి మ్యాపింగ్ చేసి, వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎంపిక అయిన జలవనరులను అభివృద్ధి, మరమ్మత్తు పనులను చేస్తారని పేర్కొన్నారు. దీంతో పక్షులు, జంతువులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈలు సంతు ప్రకాశ్, ప్రశాంత్, డీఈలు, ఏఈలు, ఎఫచవతీతీచరచవతీతీచ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ట్రాన్స్ జెండర్లకు ఉపాధి హామీ కింద యూనిట్ల మంజూరు



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 19 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో ట్రాన్స్?జెండర్ల జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని ట్రాన్స్?జెండర్లకు రెండు యూనిట్లు మంజూరు చేయగా, ఇందులో భాగంగా రెవెన్యూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇద్దరు ట్రాన్స్?జెండర్లకు ఒక్కొక్కరికి రూ.1,50,000 చొప్పున రుణాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్?జెండర్లకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందుకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు పెంచేలా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిలో స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాలరావు, సూపర్?డెంట్ రాజయ్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలతతో పాటు ట్రాన్స్?జెండర్లు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అధికారుల కృషిని కలెక్టర్ అభినందించారు

# సన్ రైజ్ సంస్థ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రానికి వస్తువులు పంపిణీ







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ:- నారాయణపురం గ్రామంలో 3 అంగన్వాడీ కేంద్రాల్లో సామినేని మురారి సీనియర్ జర్నలిస్ట్ మనవరాలు చిరంజీవి కంచేటి తను శ్రీ ప్రియ పుట్టిన రోజు సందర్భంగా బేబి చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కుర్చీలు, చాపలు, వాటర్ క్యాన్స్, కుక్కర్ లు, టేబుల్స్, మొదలైన సుమారు 20,000 ల రూపాయల విలువైన వస్తువులు సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. ఈ వస్తువులు పిల్లల కోసం మరియు గర్భిణీ స్త్రీలకు చాలా చక్కగా ఉపయోగపడతాయి అని చెప్పారు.తల్లాడ ఎంఈఓ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు అవసరం అనేవారికి ఉపయోగకరంగా ఉన్నాయని, ఇలా ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న సన్ రైజ్ సంస్థ వారికి అభినందనలు తెలిపారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో రోజువారీ ఉపయోగించే వస్తువులు పంపిణీ చేయటం వల్ల చాలా ఉపయుక్తంగా ఉంటాయి అని, వీటిని సదుపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, ఏనుగు కిరణ్ బాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్, పంచాయతీ

కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 361.55 కోట్ల అభివృద్ధి పనులకు 'సీఎం రేవంత్' శ్రీకారం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు పొంగులేటి తుమ్మల నాగేశ్వరావు లతో కలిసి పాల్గొన్న.
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19( అక్షరం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏదులాపురంలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

365.55 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. కూసుమంచి 100 పడకల ఆసుపత్రి, ఏదులాపురం నర్సింగ్ కళాశాల, మద్దులపల్లి నూతన మార్కెట్ యార్డులను ప్రారంభించి నర్సింగ్ విద్యార్థులతో కలసి ముచ్చటించారు. విద్య, వైద్యం, సాగునీరు ప్రాధాన్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపెందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 13 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయనున్న మాదినేని నాగరాణి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19/ వైరా (అక్షరం న్యూస్)

వైరా పట్టణానికి చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ మరియు సూర్యోదయ సామాజిక సేవా సంఘం సభ్యురాలు అయిన మాదినేని నాగరాణి 13వ వార్డు జనరల్ మహిళ కావడంతో ఆమె అవార్డు నుంచి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సామాజిక స్పృహ కలిగిన నాగరాణి వైరా మున్సిపాలిటీ పరిధిలో హెల్త్ క్యాంపులు ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమాలు కోవిడ్ సమయంలో ఎంతోమందిని ఆమె ఆదుకున్నారు ఇదే స్ఫూర్తితో ఆమె సేవ కార్యక్రమాలకు ముందున్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ.2023 ఎన్నికల్లో మదన్ లాల్ గెలుపుకు భర్త లక్ష్మణరావు తో కలిసి ఎంతో కృషి చేశారు. 13 వార్డు ప్రజలతో ఆమెకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 13వ వార్డులో బి ఆరచవతీతీచస్ పార్టీ టిక్కటిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు.

# గొల్లమండల శ్రీనివాసరావుకి నివాళులర్పించిన



## వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

కాపా సుధాకర్ ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో కరెంటు షాక్ తో మృతి చెందిన గొల్ల మండల శ్రీనివాసరావు (సుబ్బు) దశదిన కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ హాజరై గొల్లమండల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు

వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపా మహేష్, గుజ్జర్లపూడి చింటూ, కాపా పెద్ద రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19/ వైరా ( అక్షరం న్యూస్)

రఘునాధపాలెం మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన పురం గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో సోమవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడకు చేరిన గొర్రెల పెంపకం దారుల సంఘం సభ్యులు కొంతమంది అడిగిన ప్రశ్నలకు మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సమస్యలు పై ముఖ్యమంత్రి గారిని, మంత్రులని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని, సమస్యలపై అతి త్వరలో పరిష్కారం దొరుకుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.

గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన, ప్రభుత్వ బడ్జెట్ లోటు బడ్జెట్ గా ఉన్నప్పటికీ, సమస్యలు ఒక్కొకటిగా పరిష్కారం జరుగుతూ ఉందని, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే ప్రస్తుత కాలంలో విద్య ఎంతో అవసరమని, అందుకే గొర్రెల వృత్తిని మాత్రమే కాకుండా విద్యకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురవయ్య కుమారులు పురం సీతయ్య పురం అచ్చయ్య, దొంతబోయిన ఉపేందర్, అల్లిక రామకృష్ణ కుర్రి పెద్ద మల్లయ్య, కుర్రి హరీష్, రావు, గాజుల రామారావు, సప్పిడి వెంకటనారాయణ,ఎర్రగడ్డ లింగయ్య, బంధువులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న టీజీసెట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు

**పి.పి.ఎల్ రాష్ట్రఉపాధ్యక్షులు పప్పుల రమణ.**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (అక్షరం న్యూస్)

ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలతో పాటు 6,7,8,9 తరగతుల బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కి దరఖాస్తు రేపటితో(21) ముగియనుందని, టిజిసెట్ చీఫ్ కన్వీనర్, సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి కృష్ణఆదిత్య ప్రకటించారని, ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ (పి.పి.ఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల. రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురుకులల్లోని వసతి, సదుపాయాలు, సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించుటయే కాక విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ఆసక్తివున్న రంగంలో శిక్షణ ఇప్పించి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, నేడు గురుకులాల్లోని విద్యార్థులే రాష్ట్ర,దేశ క్రీడల్లో అత్యుత్తమంగా రాణిస్తున్నారని అంతేకాక కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో అత్యధిక సీట్లు సాధించడమే కాక దేశంలోనే ప్రతిష్టాత్మకమైన అజీమ్ ప్రేమజీ, డిల్లీ, అశోక మరియు సెంట్రల్ యూనివర్సిటీ లలో సీట్లు సాధించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 న అన్ని జిల్లాల్లో జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాస్ ఫోటో, ఆధార్ నెంబర్ లతో ఆన్లైన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ పేద విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలువేయాలని కోరారు.

# అక్షరం నేర్పాల్సిన చేతులతో ఇసుక మోయిస్తున్న 'ప్రజ్ఞ' స్కూల్!





- విద్యార్థులతో వెట్టిచాకిరి.. సోషల్ మీడియాలో వైరల్
- ఎంఈఓ కార్యాలయం పక్కనే అమానుషం.. చర్యలకు పీడీఎస్యూ డిమాండ్

మంచిర్యాల జిల్లా / కన్నెపల్లి /జనవరి 19 /అక్షరం న్యూస్ –

?విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఒక ప్రైవేట్ పాఠశాల, వారిని కూలీలుగా మార్చి వెట్టిచాకిరి చేయిస్తున్న అమానుష ఘటన కన్నెపల్లి మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని ప్రజ్ఞ మోడల్ స్కూల్ యాజమాన్యం మైనర్ విద్యార్థులతో భవన నిర్మాణ పనులు చేయిస్తూ, వారి చేత ఇసుక మోయిస్తున్న దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి.కన్నెపల్లి మండల విద్యాధికారి (వీజూ) కార్యాలయానికి మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కూతవేటు దూరంలోనే ఉన్న ప్రజ్ఞ మోడల్ స్కూల్?లో సోమవారం విద్యార్థులతో భవన నిర్మాణ పనులు చేయించారు. ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో, ఉపాధ్యాయుల కనుసన్నల్లోనే విద్యార్థులు భవనం పైకి ఇసుక మోయడం చూసి స్థానికులు విస్తుపోయారు. పాఠశాలకు చదువుకోవడానికి పంపిస్తే, పిల్లలతో ఇలాంటి పనులు చేయించడంపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా కండిషన్ లేని వాహనాల్లో విద్యార్థులను తరలిస్తున్నారని, ఈ విషయాలన్నీ స్థానిక ఎంఈఓకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంత దారుణం ఎంఈఓ ఆఫీస్ పక్కనే జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.కఠిన చర్యలు తీసుకోవాలి: పీడీఎస్?యూఈ ఘటనపై పీడీఎస్?యూ జిల్లా కార్యదర్శి రెడ్డి చరణ్ తీవ్రంగా స్పందించారు. బాల కార్మిక చట్టం ప్రకారం పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహిస్తున్న మండల విద్యాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి విద్యార్థులతో కూలి పనులు చేయించిన పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# మహిళలు ఆత్మ గౌరవంగా జీవించేలా వడ్డీ లేని రుణాల కార్యక్రమం అమలు





- . డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మహిళల వ్యాపారులు చేసి ఆర్థికంగా ఎదగాలి..

- మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటు..
- 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి, మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మధిర, జనవరి 19 (అక్షరం న్యూస్)

మహిళలు ఆత్మ గౌరవంగా జీవించేలా వడ్డీ లేని రుణాల కార్యక్రమం అమలు జరుగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం మధిరలో 34 కోట్లతో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించి, ఆసుపత్రిలోని సర్జికల్ కన్సెల్టేషన్ రూమ్, ఆర్థోపెడిక్ రిసెప్షన్ రిజిస్ట్రేషన్, శానిటేషన్ వర్క్ డిస్పెన్సరీ, క్యాజువాలిటీ డయాలసిస్ కాంప్లెక్స్, బయో మెడికల్ వేస్ట్ రూమ్, లేబర్ బ్లాక్ రూమ్స్, ఎమర్జెన్సీ వార్డులను డిప్యూటీ సీఎం పరిశీలించి, డయాలసిస్ మెషిన్ ను ప్రారంభించారు.అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్లో మహిళా శక్తి సభ్యులకు వడ్డీ లేని రుణాలను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లిడిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో మహిళలకు 5 వేల కోట్ల రూపాయల రుణాలను నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుటుంబ అవసరాలకు, వ్యాపారాల నిమిత్తం డబ్బును వినియోగించుకునే మహిళలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం గొప్పతనం తెలుస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. స్వయం సహాయక మహిళ సంఘాలలో అధికంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు అధికంగా ఉంటారని అన్నారు. ఎస్.హెచ్.జిలు లేని పక్షంలో పిల్లల చదువులకు,అనారోగ్య సమస్యలకు, అత్యవసర పరిస్థితులకు బయట అధిక వడ్డీకి రుణాలు తీసుకునే దుస్థితి ఉండేదని, అటువంటి పరిస్థితుల నుంచి మహిళలను బయటకు తీసుకుని వచ్చేందుకు ఆనాడు వైయస్సార్ వడ్డి లేని రుణాల కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు.మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా స్వయం సహాయక సంఘాలు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు వడ్డి లేని రుణాల కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చర్చించి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని మరోసారి ప్రారంభించామని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో 21 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన వడ్డీ లేని రుణాలు సొమ్ము మహిళా సంఘాలకు చెక్కుల ద్వారా అందించామని, నేడు పట్టణ ప్రాంతంలోని సంఘాలకు మరో 5 వేల కోట్ల రుణాలకు సంబంధించి సొమ్మును అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. వడ్డీ లేని రుణాలతో స్వయం సహాయక మహిళా సంఘాలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘాలు వ్యాపారం చేయడంలో సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం అందించాలని, లాభదాయకమైన వ్యాపారం, మార్కెటింగ్ అవకాశాలు, ఉత్పత్తి నైపుణ్యాలు వంటి అన్ని అంశాలలో సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు.ఉత్పత్తి రంగంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వం భావిస్తున్నదని, అందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు మధిర సెంటర్ లో ఎన్జీవోల సమన్వయంతో ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా చిన్న, సూక్ష్మ కుటీర పరిశ్రమల పార్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేసిన కరెంటు ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం పరంగా ఉన్న క్యాంటీన్ లను ఇందిరమ్మ క్యాంటీన్ పేరిట మహిళా సంఘాలకు అందించామని అన్నారు. ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మధిర పట్టణంలో మహిళా సంఘాల కోసం ప్రత్యేక అధికారిని నియమించామని తెలిపారు. మధిర పట్టణంలో ప్రస్తుతం 5688 మంది మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, మరో 5000 మంది మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరాలని, కనీసం 10 వేల మంది మహిళలతో మధిర పట్టణంలో మహిళా సంఘాలలో చేరాలని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళా సంఘాలు అమూల్ వంటి పెద్ద సంస్థలకు ధీటుగా 40 వేల మంది మహిళలతో ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మధిర పట్టణానికి సమీపంలో అభివృద్ధి చేస్తున్న పరిశ్రమల పార్క్ లో మహిళ వ్యాపారులకు ప్రత్యేకంగా భూమి కేటాయింపు చేస్తామని అన్నారు. వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా అవసరమైన శిక్షణ, బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

లిలిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మధిర పట్టణ పరిధిలో కోటి 86 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ప్రభుత్వం నేడు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు మంచి లాభదాయకమైన వ్యాపార యూనిట్లు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల మాదిరిగానే పట్టణ ప్రాంతాలలో కూడా వడ్డి లేని రుణాలు కార్యక్రమం అమలు అవుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమం చేపట్టిందని, స్వశక్తి మహిళా సంఘాల ద్వారా ఖమ్మం మహిళా మార్ట్ ఏర్పాటు చేసి నెలకు 50 వేల వరకు లాభం సంపాదిస్తున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థల నిర్వహణ, అభివృద్ధి పనులు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికో మహిళ, ఊరికో బండితో కదిలి రావాలి

- హైదరాబాద్ లో జనవరి 25-28 వరకు 14వ జాతీయ మహాసభలు
- జనవరి 25న ఎన్టీఆర్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ.
- ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయండి .
- ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకులు మచ్చా మణి.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 /వైరా (అక్షరం న్యూస్)

ఐద్వా జాతీయ మహాసభ సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు ఇంటికో మహిళా ఊరికో బండితో కదిలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, డివిజన్ నాయకురాలు మచ్చా మణి కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య నగర్ లో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జెండాను ఐద్వా సీనియర్ నాయకురాలు పెద్దమళ్ళ పద్మ తిలకం ఎగురవేశారు. ఐద్వా జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గుడిమెట్ల రజిత, మచ్చా మణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మొదటిసారి జనవరి 25 నుంచి 28 వరకు ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. మహిళల హక్కులు, విద్య, భద్రత, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తదితర మహిళల అనేక సమస్యలపై ఐద్వా సమరశీల పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని, మహిళలు, యువతులపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జాతీయ మహాసభకు జాతీయ నాయకులు బృందాకారత్, అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలె, జాతీయ నాయకులు ఎస్.పుణ్యవతి, సుధా సుందర రామన్ హాజరవుతారని, మహిళలు భారీగా హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ నాయకులు తోట కృష్ణవేణి, బాణాల వెంకట్రావమ్మ, భూక్యా విజయ, చావా కళావతి, మాదినేని రజిని, తాటి కృష్ణకుమారి, తోట పద్మావతి, దేవబత్తిని లక్ష్మితులసి, లైన్స్ క్లబ్ సభ్యురాలు మాదినేని సునిత, కోటేరు మాధవి, ఎనమద్ది సక్కుబాయి, మాయా సింగ్, గుండ్ల కళ్యాణి, నక్క పద్మజ, మాదినేని పద్మ, కుదురుపాక నాగమణి, ఇమ్మడి శైలజ, పొనుగుమాటి అఖిల, మౌనిక, రోజా, భావన, సాహితి, నాళ్ల మాధవి, రత్నకుమారి, విజయ, కుమారి, మహేశ్వరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# గొల్లమందల శ్రీనివాసరావు సుబ్బుకు నివాళులర్పించిన సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి...



కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ మెంబర్లు ఎంఆర్పిఎస్ నాయకులు....

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జనవరి19( అక్షరం న్యూస్)

తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి గొల్లమందల శ్రీనివాసరావు ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందారు. సోమవారం ,శ్రీనివాసరావు దశదిన కర్మ గొల్లగూడెం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి హాజరై శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డ్ మెంబర్ దుర్గారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇస్నేపల్లి వీరయ్య, గొల్లమందల సింహాద్రి,సుందర్ రావు, ఇస్నేపల్లి దాసు, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు( పెద్ద మాదిగ ), ఇసనపెల్లి లక్ష్మణ్, పగిడిపల్లి సురేష్, ఏసోబు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇశ్నేపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మన శంకర వరప్రసాద్ దూకుడు

## 292 కోట్ల గ్రాస్ కలెక్షన్లతో రికార్డు

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్‌ఫుల్ షోలను నమోదు చేస్తూ, అద్భుతమైన వసూళ్లతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.292 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఇదే జోరు కొనసాగితే, అతి త్వరలోనే రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఈ చిత్రం అడుగుపెట్టడం ఖాయమని అంటున్నారు. ఈ స్థాయి వసూళ్లతో 2026 సంవత్సరానికి టాలీవుడ్‌కు అదిరిపోయే ఆరంభం లభించినట్లైంది. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పైగా రాబోయే వారం రోజుల పాటు పెద్దగా పోటీ లేకపోవడంతో, వసూళు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఆడ్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక



కరీంనగర్/జమ్మికుంట/ జనవరి 19 /అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ఆడ్తి దారుల భవనంలో ఆడ్తి దారుల సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా పాకాల రవీందర్ రెడ్డి, అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుత్తి కుమార్, కోశాధికారిక రావికంటి సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఆడ్తి దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని. అదేవిధంగా ఎల్లవేళలా వారి అందుబాటులో ఉంటూ వారి యొక్క క్షేమాలు చూసుకుంటానని అన్నారు. తనపై నమ్మకంతో నాలుగవసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్, పోల్సాని సంపత్ రావు, జనార్దన్ రెడ్డి, రాకం రమేష్, కడారి రవి, ఎగితా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగావాసవి డైమండ్ క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవం..

- నిరుపేద ఆర్యవైశ్యులకు సేవ చేయడమే లక్ష్యంగా..
- ముందుకు సాగుతామంటూ ప్రతిజ్ఞ..







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 వైరా (అక్షరం న్యూస్)

ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వర్తక సంఘం వైరా అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో.. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం లో ఆదివారం రాత్రి వాసవి డైమండ్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆగిరి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ గవర్నర్ చారుగుండ్ల శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్ర రావు లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. నూతన కార్యవర్గ సభ్యులు క్లబ్ అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు.. సేవ భావంతో ముందుకు సాగుతూ.. డైమండ్ క్లబ్ కు గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టేలా.. విశేషంగా సేవలు అందించాలని వారు కోరారు.. ఈ సందర్భంగా వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వజినేపల్లి రవి, కోశాధికారి ఇనగుర్తి నాగేశ్వరరావు, తో పాటు 5గురు ఉపాధ్యక్షులు, మరో 3గురు కార్యదర్శులు, 12 మంది గౌరవ సలహాదారులు,14 మంది ఈసీ మెంబర్లు 2గురు కోఆర్డినేటర్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ పొలిటికల్ చైర్మన్ మెంబర్షిప్ చైర్మన్ లు ప్రమాణ స్వీకారం చేశారు.. ఈ సందర్భంగా నిరుపేద ఆర్యవైశ్యులకు సేవనందించటమే ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.. అనంతరం మూడు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులను వితరణగా అందించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్ర రావు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు , ఆర్యవైశ్య




కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళకృష్ణమూర్తి , హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు , వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, వైరా పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ , ఎంద్రపుడి శివశంకర్, కొల్లా రాంబాబు, నూకల ప్రసాద్ రావు, సుబ్బారావు,




వజినేపల్లిచక్రధరరావు, కొమిరిశెట్టి శ్రీధర్, కాజా సైదారావు, గ్రంధి విశ్వేశ్వరరావు, గజ్జల భాస్కర్, గజ్జల కృష్ణమూర్తి, కొత్త వెంకటేశ్వరరావు, గుమ్మడిపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి వెంకటరమణ, తెల్లాకుల సందీప్, చల్లా వెంకటరమణ, సముద్రాల మురళీకృష్ణ, కటకం శివకృష్ణ, రఘువీర్, అవినాష్, నంబూరి ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు




# 1380 కోట్లతో 81 సోలార్ గ్రామాల ఏర్పాటుకు చర్యలు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





సోలార్ రూఫ్ టాప్ ద్వారా గ్రామస్తులకు ఆదాయం..

పంట పొలాల్లో మిగిలిన గడ్డి కాల్చొద్దు..

బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ప్రారంభించి, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

ఖమ్మం/స్టాఫ్ జనవరి 19 వైరా ( అక్షరం న్యూస్)

పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం

1380 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 81 సోలార్ గ్రామాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో సీఎండి ఏ. శరత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిపై ప్రభుత్వం పూర్తి ఖర్చు భరిస్తూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి ఉత్పన్నమైన విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకుంటూ, మిగిలింది గ్రిడ్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 1380 కోట్ల ఖర్చుతో 81 సోలార్ గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలు ఉండగా, అందులో బోనకల్ మండలంలో ఉన్న అన్ని 22 గ్రామాలను 306 కోట్లతో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేశామని అన్నారు. 24 కోట్ల రూపాయలతో రావినూతల గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సోలార్ రూఫ్ టాప్ సంవత్సరానికి 14 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, అవసరమైన విద్యుత్ మనం వినియోగించు కొని, మిగిలినది గ్రిడ్ కు అమ్ముకుంటే ప్రభుత్వం యూనిట్ కు 2 రూపాయల 57 పైసల చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు.

గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించేవారని, నేడు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టామని అన్నారు. సోలార్ పంప్ సెట్ ను షెడ్ లా కూడా ఉపయోగ పడుతుందని అన్నారు.

పంట పొలాల్లో మిగిలిపోయిన గడ్డిని కాల్చి వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, రైతులు ఎవరు దయచేసి పొలాలకు నిప్పు పెట్టవద్దని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పర్యావరణ కాలుష్యం వల్ల మన



అదే విద్యుత్ శాఖ ప్రజలకు నగదు చెల్లించేలా పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరం మేరకు మాత్రమే కరెంట్ వాడుకుంటూ మిగిలిన విద్యుత్తు అమ్మడం ద్వారా ఆదాయం పొందాలని డిప్యూటీ సీఎం సూచించారు.

బోనకల్ మండలంలో ప్రతి రైతుకు వ్యవసాయ పంప్ సెట్ లు కూడా సోలార్ ద్వారా నడిచేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంట ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా కూడా రైతులు జీవనానికి ప్రమాదం ఏర్పడుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎసచవతీతీచ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.





# లోకో పైలట్ల సమస్యలు పరిష్కరించాలి: కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన




/?మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి / జనవరి 19 /అక్షరం న్యూస్ –

దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న లోకో పైలట్ల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం బెల్లంపల్లిలో నిరసన చేపట్టారు. యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శంకర్రావు, సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్రావుల పిలుపుమేరకు పట్టణంలోని లోకో క్రూ లాబీ ఎదుట లోకో పైలట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మన్ ఎస్.నాగరాజు, సెక్రెటరీ జి. సాంబశివుడు మాట్లాడుతూ లోకో పైలట్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును విమర్శించారు. ప్రధానంగా లోకో పైలట్లకు 120 కిలోమీటర్లకు అలవెన్స్ చెల్లించాలని మరియు ప్రస్తుతం ఉన్న పని వేళలను క్రమబద్ధీకరిస్తూ 8 గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమాలు ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగుతాయని వారు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని, లోకో పైలట్లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసనను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ షోకేస్ మీనా, నాయకులు నీరజ్ అగర్వాల్, వివేక్, మీనాతో పాటు పెద్ద సంఖ్యలో లోకో పైలట్లు పాల్గొన్నారు.

# గ్రామపాలనలో సర్పంచ్ లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






- ప్రభుత్వ పథకాలు ప్రజల గడప గడపకు చేరే విధంగా కృషి చేయాలి..
- సర్పంచ్ లు బాధ్యతతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో నిలుస్తాయి..
- ఖమ్మం టిటిడిసి సమావేశ మందిరంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు నిర్వహించిన శిక్షణ తరగతులలో పాల్గొని అవగాహన కల్పించిన
- జిల్లా కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (అక్షరం న్యూస్)

గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని, అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తుచేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని, పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా వేతనాలు సమయానికి చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులుగా కాక ప్రజల సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.







## కివీస్‌ను వేటాడబోతున్న సూర్యసేన

భారత్, న్యూజిలాండ్ జట్లు టీ20ల్లో తలపడినప్పుడల్లా పోరు హోరాహోరీగా సాగుతుంది. ఇప్పటివరకు ఈ రెండు జట్లు మొత్తం 25 అంతర్జాతీయ టీ20ల్లో ముఖాముఖి తలపడ్డాయి. ఇందులో టీమిండియా స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ 14 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కివీస్ జట్టు 10 మ్యాచ్‌ల్లో గెలుపొందగా, ఒక మ్యాచ్ టైగా ముగిసింది. ద్వైపాక్షిక సిరీస్‌ల విషయానికొస్తే, ఇప్పటివరకు జరిగిన 8 సిరీస్‌లలో భారత్ 5 గెలిచింది. ముఖ్యంగా గత నాలుగు సిరీస్‌లుగా టీమిండియాను కివీస్ ఓడించలేకపోయింది. సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు భారీ షాక్ తగిలింది. యువ సంచలనం తిలక్ వర్మ, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయాల కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యారు. తిలక్ స్థానంలో సీనియర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ జట్టులోకి రాగా, సుందర్ స్థానాన్ని లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ భర్తీ చేయనున్నారు. ఇక టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌కు అద్భు తమైన రికార్డు ఉంది. అతని సారథ్యంలో భారత్ ఇప్పటివరకు ఒక్క టీ20 సిరీస్ కూడా ఓడిపోలేదు. అయితే, గత 22 ఇన్నింగ్స్‌లుగా సూర్య బ్యాట్ నుంచి కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాకపోవడం అభిమానులను కాస్త ఆందోళనకు గురిచేస్తోంది. వచ్చే నెలలో జరగబోయే టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు భారత్‌కు ఇదే ఆఖరి సిరీస్. జనవరి 21 (బుధవారం) నాగ్‌పూర్ వేదికగా తొలి టీ20 జరగనుంది. వన్డే సిరీస్‌లో చారిత్రాత్మక విజయం సాధించి మంచి ఊపు మీద ఉన్న న్యూజిలాండ్‌ను సొంత గడ్డపై అడ్డుకోవడం సూర్య సేనకు అతిపెద్ద సవాల్. సొంత పరిస్థితులు మనకు అనుకూలంగా ఉన్నప్పటికీ, మిచెల్ సాంట్నర్ సారథ్యంలోని కివీస్ జట్టును తక్కువ అంచనా వేయలేం. ముఖ్యంగా హోల్కర్ స్టేడియంలో ఓటమి తర్వాత, టీమిండియా కుర్రాళ్లు ప్రతీకారం తీర్చుకోవాలని పట్టుదలతో ఉన్నారు.




## రోహిత్ శర్మ వన్డే కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడినట్లేనా?




న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలమవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 61 పరుగులు మాత్రమే చేయడంతో, 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆయన స్థానంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి పెట్టారు. అయితే, తాజా సిరీస్‌లో ఆయన ప్రదర్శన నిరాశపరచడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కోచ్ గంభీర్ ఎప్పుడూ కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని మొగ్గు చూపుతుంటారు. 2027 ప్రపంచ కప్ నాటికి జట్టును యువతతో నింపాలని ఆయన భావిస్తున్నారు. రోహిత్ వయస్సు రీత్యా ఆయన ఫిట్‌నెస్, ఫామ్‌ను గంభీర్ నిశితంగా గమనిస్తున్నారు. గిల్ సారథ్యంలో కొత్త తరం జట్టును నిర్మించే క్రమంలో సీనియర్లను పక్కన పెట్టే సాహసం గంభీర్ చేస్తారా అనేది ఇప్పుడు ఆసక్తికరం. న్యూజిలాండ్ సిరీస్‌లో విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను నిలబెట్టుకోగా, రోహిత్ మాత్రం తడబడ్డారు. గతంలో దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఇద్దరూ రాణించి విమర్శలకు సమాధానం ఇచ్చారు. కానీ ఇప్పుడు రోహిత్ వరుసగా విఫలమైతే, గంభీర్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2027 ప్రపంచ కప్ దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలోని వేగవంతమైన పిచ్‌లపై రోహిత్ శర్మకు ఉన్న అనుభవం, ఆయన ఆడే 'పుల్ షాట్లు' జట్టుకు ప్లస్ పాయింట్ అవుతాయి. రోహిత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు ఉండే భయం అంతా ఇంతా కాదు. ఈ కోణంలో చూస్తే ఆయన అనుభవం జట్టుకు ఎంతో అవసరం. ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609